# నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా??

**చిత్రం: వయసు పిలిచింది (1978)**

**పాడినవారు: వాణీ జయరాం**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా??

నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా??
నువ్వు రమ్మంటే ఎక్కడికైనా రానన్నానా??
నీ ముద్దు ముచ్చట కాదంటానా? సరదా పడితే వద్దంటానా??
హాయ్ య!!

నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా??
నువ్వు రమ్మంటే ఎక్కడికైనా రానన్నానా??
నీ ముద్దు ముచ్చట కాదంటానా? సరదా పడితే వద్దంటానా??
హాయ్ య!!

**చరణం 1:**

నీ కోసమే మరుమల్లెలా పూచింది నా సొగసూ..

నీ పూజకే కర్పూరమై వెలిగింది నా మనసూ..

నీ కోసమే మరుమల్లెలా పూచింది నా సొగసూ..

నీ పూజకే కర్పూరమై వెలిగింది నా మనసూ!!

దాచినదంతా నీ కొరకే, దాచినదంతా నీ కొరకే..

నీ కోరిక చూస్తే.. నను తొందర చేసే..

నా ఒళ్ళంతా ఊపేస్తూ ఉంది.. నాలో ఏదో అవుతోంది!!

నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా??

నువ్వు రమ్మంటే ఎక్కడికైనా రానన్నానా??

నీ ముద్దు ముచ్చట కాదంటానా? సరదా పడితే వద్దంటానా??

హాయ్ యు!!

చరణం 2:

నీ మగతనం నా యవ్వనం శృంగారమే చిలికే..

ఈ అనుభవం ఈ పరవశం సంగీతమై పలికే..

పరుగులు తీసే నా పరువం.. పరుగులు తీసే నా పరువం..

ఈ కథలే వింటే.. నువ్వు కావాలంది..

నా మాటే వినకుంది నీకూ నాకే జోడందీ!!

నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా??

నువ్వు రమ్మంటే ఎక్కడికైనా రానన్నానా??

నీ ముద్దు ముచ్చట కాదంటానా? సరదా పడితే వద్దంటానా??

హాయ్ యు!!

**ర ర ర ర ర ర ర ర...**

**రరర రా రరర రా..**

**నువ్వడిగింది ఏనాడైనా లేదన్నానా??**

**నువ్వు రమ్మంటే ఎక్కడికైనా రానన్నానా??**

**నీ ముద్దు ముచ్చట కాదంటానా? సరదా పడితే వద్దంటానా??**

**హాయ్ య!!**